జైనథ్ మార్కెట్ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్‌యాదవ్

ఎదులాపురం, మార్చి 22 : గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేయడమే తప్ప, అవినీతి పాల్పడ్డ దాఖలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తూ అక్రమాలకు పాల్పడడం జరుగుతుందని బీఆర్ఎస్ జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్‌యాదవ్ అన్నారు. ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనగ కొనుగోళ్లలో అమాయక హమాలీల నుంచి జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ డబ్బులు వసూలు చేశారని, సాక్ష్యాలతో సహా అవి బయటకు వచ్చాయని అన్నారు. జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కారణంగా కొనుగోళ్ల సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన సదరు చైర్మన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి స్పందించాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలా దేవికి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైతులకు న్యాయం జరిగేలా వారి తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్ యాదవ్, దేవన్న, లచ్చారెడ్డి, మేడిపట్ల స్వామి, అడెల్లు పాల్గొన్నారు.

దాబాల్లో మద్యం విక్రయాలు జరిపితే చర్యలు

- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీస్ స్టేషన్లు తనిఖీ

ఇచ్చోడ: మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఇచ్చోడ, మార్చి 22: దాబాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని, మద్యం అమ్మకాలు జరిగితే చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న వాహనాలపై కేసుల వివరాల గురించి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, రోడ్డు ఇంజినీరింగ్ తప్పిదం ఉన్న ప్రదేశాల్లో సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని అవలంబిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి పండించడం సేవించడం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇచ్చోడలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆదివాసీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలను నష్టపోతారు అనే విషయాన్ని తెలియజేస్తూ చైతన్య పరచాలని సూచించారు. ఆయన వెంట ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

నేరడిగొండ పోలీస్టేషన్, హోటళ్లు తనిఖీ

నేరడిగొండ, మార్చి 22 : నేరడిగొండలోని దాబా హోటల్‌ను ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. హోటల్‌లో బహిరంగంగా మద్యం విక్రయించడంతో పాటు సేవిస్తున్న విషయాన్ని గమనించి కొంత మందిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాబా నిర్వాహకుడు గోపిపై కేసు నమోదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్స్ సెంటర్ పరిశీలన

ఎదులాపురం, మార్చి 22: ఆదిలాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. డీఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఎస్పీకి పూలమొక్కను అందజేసి డీఎస్పీ జీవన్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం కంట్రోల్ రూమ్ పని తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

తాంసి, మార్చి 22: భూగర్భజలాలు అడుగంటుతున్న తరుణంలో పంట చేన్లలోని బోరు బావుల వద్ద నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో మోహన్ రెడ్డి సూచించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని గిరిగామ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నీటి ఎద్దడి నివారణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలపై అవగాహన

బోథ్, మార్చి 22 : భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని బోథ్ ఎంపీడీవో రమేశ్ అన్నారు. శనివారం కోట(కే) గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో తాగునీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సొనాల ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో అతుల్‌కుమార్, ఏపీవో జగ్దీరావ్, ఏఈ కల్యాణ్ పాల్గొన్నారు.

చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలపై..

బోథ్, మార్చి 22: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని నాగభూషణం హై స్కూల్‌లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీశ్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వెంకటేశ్, ప్రధానోపాధ్యాయుడు కిశోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాడి లక్ష్మీపతి మరణం పార్టీకి తీరనిలోటు

ఉట్నూర్, మార్చి 22 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాడి లక్ష్మీపతి మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, రాష్ట్ర నాయకుడు భరత్ చౌహాన్ అన్నారు. పాత ఉట్నూర్‌కు చెందిన జాడి లక్ష్మీపతి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ ఎంపీపీ జైవంత్‌రావ్, నాయకులు విజయ్, రమేశ్, సలీం, భరత్, కలీం, అమ్జద్, నితిన్, శ్రీకాంత్ ఉన్నారు.

రుచికరమైన భోజనం వడ్డించాలి

నార్నూర్, మార్చి 22 : విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు రుచికరమైన భోజనం వడ్డించాలని ఎంపీడీవో జవహర్‌లాల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని జామాడ గ్రామాన్ని సందర్శించారు. పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను పరిశీలించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

జాకీర్‌గూడలో నీటిపై అవగాహన

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 22: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని జాకీర్ గూడ గ్రామంలో శనివారం జల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రౌండ్ వాటర్ అసిస్టెంట్ శ్రీవల్లి ప్రజలకు నీటిని ఎలా వినియోగించుకోవాలో, ఏ విధంగా పొదుపు చేయాలో వివరించారు. అనంతరం వారికి నీటి బిందెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాకీర్ గూడ పటేల్ భీంరావ్, జంగు, కార్యదర్శి పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, మార్చి 22 : ప్రభుత్వ కొలువులే కాకుండా ప్రైవేట్ రంగంలో కల్పించే ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా అన్నారు. శనివారం ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో వైఎస్కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ లైన్ అసెంబ్లింగ్ అసిస్టెంట్ ఆపరేటర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనికి నిరుద్యోగులు పాల్గొనగా వారికి ఉపాధి వివరాలు వివరించారు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ఎదులాపురం, మార్చి 22 : తెలంగాణ ఓవర్ సిస్ మ్యాన్ పవర్ (టామ్‌కామ్) కంపెనీలో పని చేయడానికి శనివారం ఆదిలాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన లభించింది. ఐటీఐ పాసైన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో హాజరు కాగా సిబ్బంది పరిశీలించి సూచనలు చేశారు. కంపెనీ ప్రతినిధులు పనిచేసే ప్రదేశం, వేతనాలు, తదితర వాటి గురించి వివరించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సూచించారు.

బుట్టాపూర్‌లో గ్రామ సభ

దస్తురాబాద్, మార్చి 22 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకం పనులపై గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా బుట్టాపూర్, చెన్నూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ. కోటి 21 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. . కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యువ ఉత్సవ్ పోటీలు

ఎదులాపురం, మార్చి 22 : ఆదిలాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్లో భారత ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం నేతృత్వంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2024-25 పోటీలు ఉత్సాహంగా సాగాయి. అనంతరం ఆయా విభాగాల్లో యువత చేసిన నృత్యాలు, ప్రదర్శనలు, పెయింటింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం అధికారి సుశీల్ బర్డ్, విశ్రాంత అధ్యాపకులు సల్లవిజయ్ బాబు, ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్‌రాం, ఎన్ వైకే సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ ఆచూకీ చెప్పండి.. ప్రోత్సాహం అందిస్తాం

ఎదులాపురం, మార్చి 22: దొంగ ఆచూకీ చెప్పండి.. ప్రోత్సాహం అందిస్తామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 17న ఆదిలాబాద్‌లోని నేషనల్ మార్ట్‌లోకి 35 అడుగుల ఎత్తున్న పైకప్పు టిన్ నుంచి లోనికి ప్రవేశించాడు. గోద్రేజ్ లాకర్‌ను పవర్ కట్టర్‌తో కట్ చేసి, లాకర్‌లోని రూ.4.82 లక్షలను నగదును దొంగలించిన విషయం తెలిసిందే. దొంగతనం చేసిన నేరస్తుడిని గుర్తించిన సమాచారాన్ని ఆదిలాబాద్ డీఎస్పీ 8712659914, 9949083333, ఆదిలాబాద్ రూరల్ సీఐ సెల్ 8712659915 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తికి ఆదిలాబాద్ రూరల్ పోలీసులు తగిన రివార్డులు అందిస్తారు.

రేపు చలో హైదరాబాద్

కుంటాల, మార్చి 22 : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు ఫిక్స్ వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్‌లో కార్యక్రమంలో భాగంగా కోఠి కమిషనర్ ఆఫీస్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో నిర్మల్ జిల్లాలోని ఆశకార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నీలాదేవి, మండలాధ్యక్షురాలు ఇంద్రమాల ఒక ప్రకటనలో కోరారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

నిర్మల్‌అర్బన్: అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

దిలావర్‌పూర్‌లో..

నిర్మల్ అర్బన్, మార్చి 22 : అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలను శనివారం నిర్మల్ పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నాయకులు ఆడుముల్ల విషాల్, హరీశ్, బబ్లు, ఆకాశ్, ప్రశాంత్, కపిల్ ఉన్నారు.

దిలావర్‌పూర్, మార్చి 22: దిలావర్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా ఎస్ఐ సంజీవ్ అధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్, మాజీ ఎంపీపీ ఏలాల చిన్నరెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాథోడ్ ఆశోక్, బీఆర్ఎస్ నాయకులు గంగారెడ్డి, అరుణ్, కొప్పుల శ్రీనివాస్, విలాస్ ఉన్నారు.

నర్సాపూర్ (జీ), మార్చి 22 : మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ సుధాన్, మండల మైనార్టీ అధ్యక్షుడు రైస్‌ఖాన్, నాయకులు ప్రశాంత్, నాగభూషణ్ ఉన్నారు.

బీఆర్ఎస్వీ నాయకులు..

దస్తురాబాద్, మార్చి 22 : విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన ఖానాపూర్ నియోజక వర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జి బొమ్మెన గోపి, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు రాజేందర్‌ను ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఖానాపూర్, మార్చి 22: ఖానాపూర్ బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు వారి ఇండ్ల నుంచి నిర్బంధించి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో బీఆర్ఎస్వీ నాయకులు కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. నిర్బంధించిన వారిలో నాయకులు మహిపాల్, నరేశ్, లాజర్, ప్రణీత్, శ్రీకాంత్, వంశీ, అంజి ఉన్నారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 22: విద్యరంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి బయలుదేరుతున్న బీఆర్ఎస్వీ నాయకులు ధరణి రాజేశ్, కుర్సెంగ భూమన్నను శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు.

ఉట్నూర్: పోలీసు స్టేషన్‌లో బీఆర్ఎస్వీ నాయకులు

దస్తురాబాద్ : పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నాయకులు

ఖానాపూర్‌లో..

నార్నూర్‌లో కేంద్రీయ బృందం పర్యటన

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి

నార్నూర్, మార్చి 22 : నీతి ఆయోగ్‌లో భాగంగా నార్నూర్‌లో రెండు రోజుల పాటు కేంద్రీయ బృందం పర్యటన ఉన్నట్లు జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలశాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన మండలంగా నార్నూర్‌ను నీతి ఆయోగ్‌లో ఎంపిక చేసిన విషయం అందరికి తెలిసిందేన్నారు. కొనసాగుతున్న అభివృద్ధిపై కేంద్రీయ బృందం పర్యటిస్తూ, సలహా, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అలాగే ప్రజలు ఇబ్బంది పడకుండా అభివృద్ధి పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో రాథోడ్ రాజేశ్వర్, తహసీల్దార్ జాడి రాజాలింగం, డివిజన్ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ,ఎంపీడీవో జవహర్‌లాల్, ఈజీఎస్ ఏపీవో జాదవ్ సురేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ప్రీతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఎల్ఆర్ఎస్ మేళా..

ఖానాపూర్, మార్చి 22: ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీలోపు ఫీజు చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పిస్తుందని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Pvt.Ltd, Nirmal** agreed to accord Loan to Sri. Chatla Ganesh S/o. Pedda Narsimhulu, age 42 Years, Occ: Business, R/o. H.No.2-69, Marlapalle, Boath Mandal, District Adilabad, by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections are raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The G.P.Door No.7-62, Constructed on Plot Nos 4,5,6,7,8 & 9. Its admeasuring total area: 30'x90'=2700 Sq.ft equal to 300 Sq.Yds equal to 252 sq.Mtrs, House R.C.C.G.F. Plinth area; 1380 Sq.fts its is situated at Ward No.7, Boath (B) Village, Boath Mandal under the limits of Municipality Adilabad, District Adilabad, within the limits of Regn. Sub. Dist. Boath and Regn. Dist. Adilabad (Subject matter to the Regd. Sale Deed No.370/2002, dated 23-12-2002) **As bounded by** (As per sale Deed) **North:** Plot of Kathuri Krishna Murthi, **South:** Plot of Kathuri Krishna Maruthi, **East:** Open Place of Kathuri Chinna Mallaiah, **West:** Road

Sd/- S.LINGAIAH, Advocate
Gollapet Street, Nirmal town & Dist., Cell:9912604136

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

HOSPITAL BUILDING FOR RENT
మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో అధునాతన ఆసుపత్రికి కావాల్సిన అన్ని వసతులతో కూడిన బిల్డింగ్ (మయూరి హాస్పిటల్ బిల్డింగ్) అద్దెకు ఇవ్వబడును.
సెల్: 98664 97869

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

వడగళ్ల వర్షం

ఇచ్చోడ: కురిసిన వడగళ్లు

ఇచ్చోడ, మార్చి 22 : మండలంలోని ముక్రా(బీ), ముక్రా(కే) తదితర గ్రామాల్లో శనివారం ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. దీంతో ఉక్కపోతతో సతమతమైన ప్రజలు కాస్త ఉపశమనం పొందారు.

ఈదురుగాలికి కూలిన ఇల్లు

పెంబి: కూలిపోయిన ఇల్లు

పెంబి, మార్చి 22 : నిర్మల్ జిల్లా పెంబి మండలం వేణునగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు ఆత్రం గంగారాంకు చెందిన ఇల్లు కూలిపోయింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రభుత్వం ఆదుకొని వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

దీక్షలో కూర్చున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎదులాపురం, మార్చి 22 : ఆదిలాబాద్‌లో మూతపడ్డ భారత సిమెంట్ పరిశ్రమ(సీసీఐ) పునరుద్ధరణకు సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాల్గవ రోజుకు చేరుకుంది. దీక్షలో విద్యార్థి, యువజన సంఘాలు 21 మంది కూర్చున్నారు. వాగ్మారే ప్రశాంత్, మహేశ్, సిడాం సాయికుమార్, ఎర్రాజీ హరీశ్, రాందాస్, అజయ్, సుదర్శన్, వినోద్, మారుతి, రాములు, సోమనాథ్, సంజయ్, సూరజ్, కళ్యాణ్, వినోద్, నిఖిల్ రెడ్డి, అభిలాష్, హరీశ్, రాహుల్, దత్తాత్రి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న వారికి 30 మంది మద్దతు తెలిపారు. సీసీఐ సాధన కమిటీ కో -కన్వీనర్లు విజ్జగిరి నారాయణ, ఈశ్వర్ దాస్, వెంకట నారాయణ, జగన్‌సింగ్, అలాల్ అజయ్ దీక్షలు ప్రారంభించారు.

నీటి వనరులను సంరక్షించాలి

బేల, మార్చి 22 : సకల జీవరాసులకు ప్రాణధారమైన నీటిని వాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలవికాస సంస్థ జిల్లా ప్రతినిధి బోయర్ నరేందర్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సిర్సన్న గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సరోజదేవి, వీడీసీ అధ్యక్షుడు సురేశ్‌రెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, భూమారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నేరడిగొండ, మార్చి 22 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో బోథ్‌ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అటుగా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేక పోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆర్ఎంపీ అరెస్టు

గుడిహత్నూర్, మార్చి 22: ఐదు నెలల గర్భం దాల్చిన బాధితురాలి గర్భం పోవడానికి చట్టవ్యతిరేకంగా మందులు ఇచ్చిన డాక్టర్ సూర్యవంశీ దిలీప్‌పై శనివారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. మండలానికి చెందిన ఓ బాధితురాలు ఐదు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు తన అర్హతకు మించి వైద్యం అందించి ఆమె అస్వస్థతకు గురికావడానికి కారణమైన డాక్టర్ సూర్యవంశీ దిలీప్‌పై యాక్ట్‌తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మెడికల్ కౌన్సిల్ ద్వారా సరైన నిర్ధారణ చేసి జిల్లా వైద్యాధికారులు అందించిన సమాచారం మేరకు ఆ డాక్టర్‌పై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

ఇంద్రవెల్లి, మార్చి 22: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లికి చెందిన ఓ విద్యార్థిని అదృశ్యమైనట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. శనివారం రాత్రి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థిని ఈ నెల 21న ఇంటి నుంచి బయలు దేరి ఉట్నూర్‌లోని పూలాజీబాబా డీఈడీ కళాశాలకు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పింది. సాయంత్రమైన తిర